




చిత్తూరులో

ఒక్క ఛాన్స్ చివరి ఛాన్స్ కావాలి

- భూములు దోచేందుకే ల్యాండ్ టైటిల్‌చట్టం
- రైతుల పంటలకు ఎయిర్‌పోర్టు పూర్తిచేస్తాం
- అంగన్‌వాడీల సమస్యలు న్యాయమైనవి
- కుప్పంలో లక్ష మెజార్టీ వస్తే 175 మనవే
- శాంతిపురం, రామకుప్పం సభల్లో చంద్రబాబు


బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి - శాంతిపురం, రామకుప్పం: జగన్ లాంటి పాలకుడు రాజకీయాలకు అనర్హుడని టిడిపి అదినేత నారా చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు జగన్ అడిగిన ఒక్క ఛాన్స్ చివరి ఛాన్స్ కావాలన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రెండోరోజు శుక్రవారం శాంతిపురం, రామకుప్పంలలో రోడ్డుషో సభలు జరిగాయి. శాంతిపురంలో అంగన్‌వాడీ శిబిరం వద్దకు నేరుగా వెళ్లి మద్దతు ప్రకటించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రోడ్డుషో సభల్లో 'స్థానికత'ను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. కుప్పంలో లక్ష మెజార్టీ వస్తే 175 స్థానాలు మనవేనని అన్నారు. 'శాంతిపురం నాకు కొత్త కాదు.. ఎపుడూ వస్తూనే ఉంటాను. కానీ మీలో ఈసారి ప్రత్యేకమైన అభిమానం కనబడుతోంది.. మిమ్మల్నిచూస్తుంటే నాకు చాలా ధైర్యంగా ఉంది.. నిన్న, నేడు మీ ఉత్సాహం చూశాక మన కుప్పంలో టిడిపికి లక్ష ఓట్ల మెజార్టీ కష్టం కాదనిపిస్తోంది. ఎపుడు ఎన్నికలు జరిగినా టిడిపి జెండా రెపరెపలాడే నియోజకవర్గాలు రెండున్నాయి. ఒకటి కుప్పం, రెండోది హిందూపురం. హిందూపురం ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం. రెండోది మీ అభిమానంతో నేను గెలిచే కుప్పం నియోజకవర్గం' అని శ్రేణులను ఉత్సాహపరిచారు. వైసిపి హయాంలో 13 శాతం పనులు పూర్తి చేసి హంద్రీనీవా నీటిని కుప్పంకు తీసుకురాలేకపోయారన్నారు. కుప్పంలో పట్టు పరిశ్రమ తీసుకురావడమే తన లక్ష్యమని, ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేసి రైతుల ఉత్పత్తులు ప్రపంచ నలుమూలలకు ఎగుమతులు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఇసుక, మైనింగ్ ఏది వీళ్ల కళ్లల్లో పడినా మటాష్ అన్నారు. ఐదేళ్లుగా కుప్పంలో రౌడీయిజం, కబ్జాలు పెరిగాయన్నారు. పెద్దిరెడ్డి వేల కోట్లు దోచుకున్నారని, ఆయన ఇంట్లో మంత్రి, ఎంఎల్‌ఎ, ఎంపి ఉన్నారన్నారు. సాక్షి విలేకరి ఎచ్చర్లలో ఎంఎల్‌ఎ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని, శ్రీకాళహస్తి ఎంఎల్‌ఎ పిఎ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. వైసిపి వాళ్లను తాను సిఎం అయ్యాక వదిలిపెట్టనన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోడానికి ఇంటికొకరు తయారవ్వాలి.. భయపడితే భవిష్యత్ ఉండదని అన్నారు.

చంద్రబాబుకు అపూర్వ స్పందన

కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గ ప్రజల అర్జీలు స్వీకరించారు. చంద్రబాబు మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరికీ నూరు రోజుల తర్వాత న్యాయం జరుగుతుందని... నూరు రోజుల తర్వాత ... మన ప్రభుత్వం వస్తుందని తప్పక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది' అని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ దళిత నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి దళిత సోదరులకు ప్రభుత్వం వస్తే ఎలాంటి కార్యక్రమాలు చేస్తామని విషయాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. వైసిపి అసంతృప్తి నాయకులను 210 మందిని టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, కన్నన్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. శాంతిపురం లక్ష్మీ థియేటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 200 మంది టిడిపిలో చేరారు.


శాంతిపురంలో

అంగన్‌వాడీలకు 'అందరి' మద్దతు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, యంత్రాంగం: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సమ్మెకు మద్దతుగా చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద సిఐటియు -ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర మాట్లాడుతూ 18 రోజులగా అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్య దోరణితో వ్యవహరించడం దారుణమన్నారు. మంత్రి వర్గం చర్చలు పేరుతో దాటవేస్తున్నారని సరైన పద్ధతి కాదని విమర్శించారు. మరోపక్క మంత్రులు, ఎమ్మెల్యేలు అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే పని చేస్తున్నారు.ఈ తప్పుడు ప్రచారాన్ని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం వేయి రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నదని, ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేయి రూపాయలు వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న పోరాటం ఉదతం కాకముందే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కారం చేయాలని, మున్సిపల్ కార్మికుల సమ్మె చర్చలు కూడా విఫలమైనాయని వెంటనే మున్సిపల్ కార్మికులు సమస్యలు కూడా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహంకు వినతిపత్రం ఇస్తూ కార్మికులు సమస్యలు పరిష్కారం చేసే బుద్ధి కలిగించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ,ఎస్టియు నాయకులు గంటా మోహన్ లతో పాటు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- పలమనేరులో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి దడాల సుబ్బారావు, బిసిఎఫ్ నాయకులు అద్దంకి రమణమూర్తి సంఘీభావాన్ని తెలిపారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గుడియాత్తం రోడ్డు వద్ద సమావేశం జరిగింది. నాయకులు గిరిధర్‌గుప్తా, ఓబుల్‌రాజు, మద్దెల సుబ్రమణ్యం, , రాధ, వెంకటప్ప పాల్గొన్నారు. దడాల సుబ్బారావు మాట్లాడుతూ తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీనే నెరవేర్చాలని కోరుతున్నామన్నారు.
- యాదమరిలో విసికె పార్టీ పూతలపట్టు ఇన్‌ఛార్జి సంతోష్ మద్దతు ప్రకటించారు. నాయకులు ఏసన్న పాల్గొన్నారు.
- బైరెడ్డిపల్లిలో తహశీల్దార్ కార్యాలయం నుంచి సచివాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. జడ్‌పిటిసి కేశవులు ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళతానని చెప్పారు. జనసేన మండల అధ్యక్షులు చైతన్యకుమార్, జనరల్ సెక్రటరీ దినేష్ పాల్గొన్నారు.
- కార్వేటినగరంలో వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాలకు చెందిన కార్యకర్తలు కళ్లకు నిల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు మమత, ఎఐటియుసి కార్యదర్శి రాధమ్మ పాల్గొన్నారు.


పలమనేరులో


కార్వేటినగరంలో

9వ రోజూ ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల దీక్షలు


సహపంక్తిభోజనాలు చేస్తున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శుక్రవారనికి 9వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఈనెల 20వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సామూహిక భోజనాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల జేఏసీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, లోకనాథం తెలిపారు. పాదయాత్ర సందర్భంగా సమగ్రశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని నాటి ప్రతి పక్ష నేతల నేటి ముఖ్యమంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనావాసాల్లోకి దుప్పి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో శుక్రవారం ఓ దుప్పి జనావాసాల్లోకి వచ్చింది. దీన్ని గమనించిన కుక్కలు వెంబడించడంతో అప్రమత్తమైన అక్కడి స్థానికులు కుక్కల బారి నుండి దుప్పిని కాపాడి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.


గ్రామస్తులు రక్షించిన దుప్పి

నగరిలో ఆశావర్కర్ల ధర్నా



నగరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

ప్రజాశక్తి-నగరి: జీతాలు పెంచి, పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ శుక్రవారం నగరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. న్యాయపరమైన సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ధర్నాకు ఏఐటీయూసీ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై, నాయకులు పవిత్ర, ఉషారాణిలు నగోమి, శేఖర్, విజయ్ కుమార్, హంస, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జపనీయులు


పాఠశాలను సందర్శిస్తున్న జపనీయులు

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌ను జపాన్ వ్యాపారవేత్తలు కోటరో, హిరోమి, రిసర్చ్ స్కాలర్ కుమారి మిసటో శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్ధులకు అందిస్తున్నా మద్యాహ్నపు భోజనం, చిక్కిలు, కోడి గ్రుడ్లు, చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. గ్రామంలో పెద విద్యార్ధులకు అందిస్తున్న పౌష్టికాహారం చాలా బాగుందన్నారు. కనకాచారి మిత్రు డు స్టాన్లీ వీరితో పాటు పాఠశాలకు తీసు కొని విచ్చేసినారు. కొంత సేపు విద్యార్థుతో గడిపి, పాఠశాల విద్యార్ధులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు ఎంతో బాగున్నట్లు చెప్పారు. వారికి వివరాలను హెచ్‌ఎం లలిత వివరించారు. వీరితో ఉపాద్యాయులు కనకాచారి, దామోదర రెడ్డి, వాణి, జి. భారతి, నిలవేణి, సుధాకర్, ఉష, యం. భారతి, ముంజుల, మహేష్, షణ్ముగం, చిట్టిబాబు, విష్ణు ప్రియ పాల్గొన్నారు.

కోవిడ్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలి

-తప్పనిసరిగా మాస్క్ వాడాలి
- డాక్టర్ రవిరాజు



పల్స్ ఆక్సీమీటర్లు వితరణ చేస్తున్న డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కోవిడ్ లక్షణాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. శుక్రవారం సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఆవరణంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో పల్సాక్సిమీటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవిరాజు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడినవారు, కిడ్నీ, షుగర్, బీపీ, ఆస్మ, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారు కరోనా మహమ్మారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే పక్కరాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదు అవుతూ మరణాలు జరుగుతున్నాయని అన్నారు. కరోనా లక్షణాలు జలుబు, దగ్గు, జ్వరం ఉన్న ప్రతి ఒక్కరూ మాస్కు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వీటి వల్ల ఇతరలకు వ్యాపించకుండా ఉంటుందన్నారు. కరోనా- లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రథమ చికిత్స చేసుకోవాలని తెలిపారు. మాస్కులు ధరించిన వారు మాస్కను చేతులతో తాకకుండా ఉండాలని, కరోనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆస్పత్రులు ఆక్సిజన్లతో పాటు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అనంతరం ఆస్పత్రికి పల్సాక్సిమీటర్లను వితరణ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ.25 లక్షలు విలువ జేసే పల్సాక్సీమీటర్లను వితరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, మండల కన్వీనర్ శేఖర్రాజు, జేసీఎఎస్ కన్వీనర్ పురంధర్, కోఆప్షన్మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, శేషాద్రి. డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ గోపినాథ్, డాక్టర్ మురళీ, యూసాఫ్. పలువురు వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణపై అవగాహన




వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీహెచ్‌వో, సిబ్బంది

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జిడి నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కుష్టు వ్యాధి నివారణపై ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఉన్న ఆశాలు సర్వే నిర్వహించి తెల్ల, గోధుమ, రాగి రంగు మచ్చలు, స్పర్శ లేని కండలు, వంటివి ఉన్న వారిని గుర్తించినట్లయితే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన పరీక్షలు వైద్యం నిర్వహించాలని సూచించారు. అలాగే వారికి కుష్టువ్యాధి అని నిర్ధారణ అయితే వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామాల సర్వే సమయంలో కుష్టు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆశాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ధర్మేంద్ర, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

అర్హులందరికీ జగనన్న విద్యా దీవెన : జెడ్పి ఛైర్మన్

- జిల్లాలో 27,721మంది తల్లుల ఖాతాలో రూ.18.72కోట్లు జమ : కలెక్టర్



విద్యా దీవెన చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అర్హులైన ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా దీవెన పథకం వర్తింపజేసినట్లు జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం వైఎస్ జగన్ విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించారు. చిత్తూరు జిల్లా సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డెప్ప, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మేయర్ అముద ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ.. చిత్తూరు జిల్లాలోని 30,111మంది విద్యార్థులకు రూ.18.72కోట్లును 27,721మంది తల్లుల ఖాతాలోకి జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం విద్యా దీవెన చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ రమ్య, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బి.సురేష్, జిల్లా సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ భాష, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పథకాలు అందించాలి : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నూతన సంవత్సరంలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్‌లు, మండల, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్‌లతో నూతన సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి మాసంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా మండల స్థాయిలో అమలు చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 2024 జనవరి 01 నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుకను రూ.2,750 నుండి రూ.3,000లుకు పెంచి అవ్వాతాతలకు అందించనున్నదని, జనవరి 01 నుండి 08వ తేది వరకు పండుగ వాతావరణంలో పెన్షన్ కానుక కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23న వైఎస్సార్ ఆసరా, ఫిబ్రవరి 05న వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టరేట్ నుండి డిఆర్డిఏ, మెప్మా, డ్వామా పిడిలు తులసి, రాధమ్మ, గంగాభవానీ, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మీ, డిఎల్‌డివో రవికుమార్, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

త్వరలో మరుదు సోదరుల విగ్రహ ఏర్పాటు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మొదలియార్ కులానికి చెందిన తొలి స్వతంత్ర్య సమరయోధులు మరుదు సోదరుల విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, నగర మేయర్ అముద, చుడ ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞాన జగదీష్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ రామ గణేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో మరుదు సోదరుల విగ్రహ ఏర్పాటుకు గంగినేని చెరువు వద్ద నగరపాలక సంస్థ స్థలం కేటాయించిందన్నారు. త్వరలో విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుల్లెట్ సురేష్

అభ్యర్థిత్వంపై సానుకూలం.. శ్రేణుల సంబరాలు


ఎస్ఆర్ పురంలో సంబరాలు చేసుకుంటున్న శ్రేణులు


ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: డిప్యూటి సీఎం నారాయణస్వామికి ముచ్చటగా మూడోసారి వైసీపీ అధిష్టానం గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిందని శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం ఎస్ఆర్‌పురంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్దఎత్తున బాణాసంచా పేల్చారు. పలువురికి స్వీట్లు పంచిపెట్టి ఆనందోత్సాహంలో మునిగితేలారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుప్పయ్య మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి మరో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి నారాయణస్వామిని గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పార్టీ మండల అధ్యక్షులు మణి, ఎంపీపీ సరిత, జనార్ధన్, సర్పంచ్ డి.వి.డిల్లయ్య, హరిత, బాబు తదితరులు పాల్గొన్నారు.

'నిజాయితీ నిలువెత్తు వ్యక్తి నారాయణస్వామి'

వెదురుకుప్పం: నిజాయితీకి నిలువుటద్దం డిప్యూటీ సీఎం నారాయణస్వామి అని వెదురుకుప్పం గృహ సారథుల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారాయణస్వామికి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరో అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆయనపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలను ఖండించారు.


విశ్వసనీయతకు మరోసారి అవకాశం : ఎంపీపీ

కార్వేటినగరం: విశ్వసనీయతకు మారుపేరైన డిప్యూటి సీఎం నారాయణస్వామిని మరో సారి గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి నారాయణస్వామిని గెలిపించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయవర్మ, సుందర రాజ్, పట్నం ప్రభాకర్‌రెడ్డి, పురంధర్, గోపినాధ్, పట్టాభిరెడ్డి, లోకనాథరెడ్డి, మురగయ్య. శేషాద్రి, అమీద్, లోకనాధనాయుడు, మురళీ, దొరబాబు, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

సర్పంచ్ కరుణశ్రీకి అరుదైన అవకాశం

ప్రజాశక్తి-వెదురుకుప్పం(కార్వేటినగరం): కార్వేటినగరం మండలంలోని గోపిశెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కరుణశ్రీకి అరుదైన అవకాశం దక్కింది. పిహెచ్ఆర్‌డిఐ, నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి 'షి ఇస్ ఎ చేంజ్ మేకర్' అనే ప్రోగ్రాం కింద శిక్షణకు ఎంపిక అయినట్లు శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఈటిసి సెంటర్ ఏవో శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఆమెతో పాటు మరో ఇద్దరు సర్పంచులు ఇద్దరు వార్డు మెంబర్లు ఎంపికైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల రాజకీయ ఎదుగుదల, మహిళా సాధికారతలో భాగంగా 'షి ఇస్ ఎ చేంజ్ మేకర్' ట్రైనింగ్ ప్రోగ్రాంలో కోసం మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు మహిళలు ఎంపికయ్యారు.


కరుణశ్రీ

అందులో భాగంగా విశాఖపట్నం గుంటూరు, చిత్తూరు జిల్లా నుంచి ముగ్గురు సర్పంచులను ఇద్దరు వార్డు మెంబర్లకు అవకాశం కల్పించారు. వీరికి ఢిల్లీలో శిక్షణ ఇస్తారు.

క్రైం కార్నర్

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి


గుండెపోటుకు గురై మృతి చెందిన కుమారస్వామి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని రామానాయుడు పల్లె గ్రామం వద్ద శుక్రవారం ఓ ఆటో డ్రైవర్ గుండెపోటుకు గురై మృతి చెందాడు. చిత్తూరు నగరం వినాయకపురంకు చెందిన కుమారస్వామి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఈ ఆటోని బాడుగ నిమిత్తం గంగాధర నెల్లూరు మండలంలోని రామానాయుడుపల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళ్లే సమయంలో ఆటో నడుపుతున్న కుమారస్వామికి గుండెపోటుకు గురైయ్యాడు. ఆటోలోంచి ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సత్యనారాయణపురం పరిధిలోని సంజీవ్ నగర్‌లో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమం సందర్భంగా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి లార్వాలను గుర్తించి అబేటు పిచికారి చేయించడం జరిగింది. ఫైరేత్రం ఇండోర్ స్ప్రేయింగ్, ఏఎల్‌వో చేయించడం జరిగింది. తరువాత ప్రజలకు సీజనల్ వ్యాధులపై, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, పీరుసాహెబ్, సూపర్వైజర్ నారాయణ, హెల్త్ అసిస్టెంట్స్ మనోహర్, గజమ్మ హెల్త్ సెక్రటరీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించాలి


సీఐ సురేష్

ప్రజాశక్తి-నగరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సీఐ సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 31న రాత్రి 10గంటల తరువాత గుంపులుగుంపులుగా తిరుగుతూ అల్లరి చేయకూడదన్నారు. రోడ్లపై కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలసి న్యూ ఇయర్ సంబరాలు జరుపుకోవాలని సూచించారు.

రామకుప్పం: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు గ్రామాల్లో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా బైక్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టేందుకు తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచుతామన్నారు.

'బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ అని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కడివారిపల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కోక ప్రకాష్ నాయుడు, అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాష్, నాయకులు రమేష్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.


ఇంటింట ప్రచారంలో టీడీపీ నాయకులు

'నవరత్నాలు-నవమోసాలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-నగరి: సీఎం జగన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని నగరి టీడీపీ ఇన్‌ఛార్జ గాలి భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం 'నవరత్నాలు-నవమోసాలు' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నవమోసాలు పుస్తకావిష్కరణ చేస్తున్న గాలి భాను

అన్నా క్యాంటీన్లో అన్నదానం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని అన్నా మాజీ సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించాలన్న దృక్పతంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్‌గౌడ్ తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ నుంచి ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు వంశీ చౌదరి, మోహన్‌నాయుడు, సూర్యుడు, హరి తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

ఆత్మస్థైర్యంతోనే ఉత్తమ ఫలితాలు


పరీక్షా సామగ్రిని అందిస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో

ప్రజాశక్తి-కార్వేటినగరం: పదోతరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఏఎస్ డబ్ల్యూవో డీ.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగరి సహాయ సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతిగృహాల పదోతరగతి విద్యార్థులకు శ్రీ లక్ష్మీనరిసింహా పాఠశాలలో పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాదించేందుకు పట్టుదలతో పాటు ప్రణాళిక ఎంతో అవసరమని చెప్పారు. అదే విధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉన్న సమయాన్ని వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. కార్యక్రమంలో సైకాలిజిస్టు హరిబాబు, వార్డన్లు వాసు, బాబు, లక్ష్మీనరసింహా కరెస్పాండెంట్ ధనంజయరెడ్డి, దిలీప్, కొషోర్, పలువురు పాల్గొన్నారు.

కోర్టులో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-నగరి: స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శుక్రవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర కేక్‌ను ఏర్పాటుచేయగా జడ్జి విష్ణువర్మ కేక్‌ను కట్‌చేసి సభ్యులకు పంచారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీ రామశాంతి, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యవాసగం, ఉపాధ్యక్షులు వేలాయుధం, కార్యదర్శి జాన్‌జోష్, సహకార్యదర్శి కే.రాము, కోశాధికారి నాగరాజు, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


కోర్టు హాలులో కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి

స్టోన్ క్వారీ లేబర్ సొసైటీ అధ్యక్షుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణానికి స్థానిక స్టోన్ క్వారీ లేబర్ సొసైటీ అధ్యక్షుడిగా గేటు పుత్తూరుకు చెందిన శ్రీనివాసులను ఎన్ను కున్నారు. టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ ను శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ పుత్తూరు చుట్టు పక్కల స్టోన్ క్రషర్‌లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని నూతనంగా ఎంపికైన శ్రీనివాసులుకు సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాసులను దుశ్శాలువాలతో, పూలదండలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ డీజే ధనపాల్, వీకే వేలాయుధం, వీకే నారాయణమూర్తి, వీకే కాశీనాథన్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-నారాయణవనం: మండ లంలోని పాలమంగళం సచి వాలయం పరిధిలోని జడ్పీ హైస్కూల్లో కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ ముఖ్య అతిథు లుగా హాజరై ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్త ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా లబ్ధి 5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ దర్శిత్ రాజ్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎంఈఓ ప్రభాకర్ రాజు, ఏ ఓ గుణశేఖర్, ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, చర్పంచ్ సాయిరవి, లబ్ధిదారులు. ప్రజాప్రతినిధులు, మెడికల్ స్టాఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం:ఎస్‌టీయూ

ప్రజాశక్తి-యాదమరి: ఉపాధ్యాయ సమస్యలు, హక్కుల కోసం పోరాటం చేస్తామని ఎస్‌టియు మండల అధ్యక్షులు గుణశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన యాదమరి మండలశాఖ నాయకులు ఎంఈవోలు రుక్మిణమ్మ, ప్రసాద్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రమేష్, బాషా, మధన్‌మో హన్‌రెడ్డి, సుబ్రమణ్యంపిల్లె, మురళీధర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, మణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నగరి: క్రీడాకారులు ఆడుదాం ఆంధ్ర ద్వారా నిర్వహించే పోటీలను అందిపుచ్చుకొని క్రీడా ప్రతిభను వ్యక్తపరచాలని ఎంఈవో శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక కేవీకే మైదానంలో బాడ్మింటన్, క్రికెట్ క్రీడలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల వరకు పాల్గొనేలా ఆడాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శోభన్‌బాబు, డీఈ నరేష్, ఏఈ రమేష్, టీపీఎం నీరజాక్షి, 4వ వార్డు కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో బాడ్మింటన్ పోటీలను ఎంపీడీవో లీలామాధవి, ప్రత్యేక అధికారి వాసు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

1న పిఎస్‌ఎల్వి సి-58 రాకెట్ ప్రయోగం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు దీటుగా దూసుకుపోతున్న ఇస్రో 2024 జనవరి 1న మరో కీలక ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోటలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్‌వి-సి 58 రాకెట్ ప్రయోగిస్తున్నారు. దీని ద్వారా 480 కిలోల బరువు ఉన్న ఎక్స్ పో శాట్ ను, కేరళ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందిం చిన ఒక కేజీ బరువున్న వీఐవై శాటును ప్రయోగిస్తున్నారు. గత ఏడాది వరసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగాలు శ్రీహరికోట నుంచి శాస్త్రవేత్తలు విజయవంతంగా చేపట్టారు. 20 24లోనూ సక్సెస్ తో ఈ రాకెట్ ను గురి తప్పకుండా విడిచి పెట్టాలని ఆశిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇస్రో సందర్శకులను ఆహ్వానించింది. ఆన్లైన్ ద్వారా షార్ లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి వీక్షకులను దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదిలా ఉంటే ఐదేళ్ల జీవితకాలం కలిగిన ఎక్స్ పో శాటిలైట్ ఒక విభిన్నమైనది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎక్స్ కిరణాల ధ్రువాన్ని అధ్యయనం చేయడం కోసం దీన్ని రూపొందించింది. బెంగళూరులోని యు.ఆర్ రావు శాటిలైట్ సెంటర్లో తయారు చేసిన ఈ ఉపగ్రహాన్ని ఇప్పటికే శ్రీహరికోటకు తీసుకొచ్చి రాకెట్ నందు అనుసంధానం పనులు చేపట్టారు. భూమికి 650 కిలోమీటర్ల తక్కువ దూరంలో పిఎస్ఎల్వి -సి 58 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని విడిచి పెట్టేలా ప్రణాళికలు రూపొందించారు. టెలిస్కోప్ లాగా పని చేసే ఈ ఉపగ్రహ సేవలో మన దేశానికి ఎంతో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటు న్నారు. పిఎస్ఎల్వి -సి 58 రాకెట్ ప్రయోగం తర్వాత ఆ వెంటనే జి ఎస్ ఎల్ వి మార్కు- 2 ప్రయోగాన్ని కూడా ఇస్రో చేపట్టనుంది.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై శ్రద్ధ ఉండదా?

కమిషనర్‌ను ప్రశ్నించిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్‌కె రఫీ

ప్రజాశక్తి- నాయుడుపేట: 'ప్రయివేట్ వ్యక్తుల ఆస్తుల పరి రక్షణపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ ఆస్తులపై ఉండదా?' అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్‌కె రఫీ నాయుడుపేట మున్సిపల్ కమిషనర్‌ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న నక్కల వాళ్లని నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బలగాలతో మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు ఖాళీ చేయించి వేరొక చోటికి పంపించడం అన్యాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా వాళ్లని అక్కడ నుంచి మరొకచోటుకు మార్పించేందుకు గతంలో కమిషనర్లు చేసిన ప్రయత్నం విఫల మండలంతో శుక్రవారం ఉదయం భారీ పోలీసులు బందోబస్తుతో ఖాళీ చేయించి వాళ్లని మరో చోటికి పంపించారు. ఈ నేపథ్యంలో నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ఎస్ కే రఫీ ఆయన నివాసంలో విలేకరుతో మాట్లాడుతూ ఒక ప్రైవేట్ వ్యక్తి కోసం అభాగ్యులైన నక్కల వాళ్లపై అధికారులు అనుసరించిన కర్కశ విధానాన్ని దుయ్యపట్టారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం సంచార జాతుల వారికి సంబంధించిన స్థలానికి దారి మాత్రమే ఏర్పాటు చేయాలని స్పష్టంగా ఉందని అలాకాకుండా సంచార జాతుల వారిని పూర్తిగా ఖాళీ చేయించి ఆయనకు స్థలాన్ని అప్పగిం చాలని ఎక్కడా లేదన్నారు. కోట్ల విలువ చేసే ఆ స్థలాన్ని మొత్తం ఆయన చేతిలో పెట్టమని ఎక్కడా సూచించ లేదన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఆ ప్రభుత్వ స్థలానికి సంచార జాతుల వారే కాపలాదారులుగా ఉన్నారని, ప్రత్యక్షం గానో పరోక్షంగానో వారు ప్రభుత్వ భూమిని కాపాడారన్నారు. ఇప్పుడు ఆ స్థలం మొత్తాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలో పెట్టేందుకు అభాగ్యులను తరిమి వేయడం దురదృష్ట కరమన్నారు. ఆ ప్రభుత్వ భూమి 30 అంకణాల స్థలంలో 10 అడుగులు లేదా 14 అడుగులు రోడ్డు వేసి దారి చూపిం చాలని, మిగిలిన స్థలంలో దుకాణ సముదాయం ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఆ ప్రభుత్వ భూమిలో 9 దుకాణాలు నిర్మించినా ఒక్కో దుకాణానికి పదివేల రూపాయలు చొప్పున నెలకి 90 వేల రూపాయలు మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు. సుమారు రూ.15 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ఆ ప్రైవేటు వ్యక్తికి ధారా దత్తం చేస్తున్నారా? లేక ఆ వ్యక్తులకు ఊడిగం చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.


విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్‌కె రఫీ

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: సిఐ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహిం చాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని ఒకటవ పట్టణ సీఐ హజరత్ బాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12గంటలు వరకు మాత్రమే సంబరాలు చేసుకునేందుకు అనుమతి ఉందన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వాహకులు లౌడ్‌స్పీకర్లు, మ్యూజిక్ సిస్టమ్ వినియోగించేందుకు విధిగా సంబంధిత పోలీస్ అధికారుల వద్ద ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా నిర్వహించకోవాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రమాదకర విన్యాసాలు, పేలుడు పదార్థాలు వినియోగించ కూడదన్నారు. అతిగా మద్యం సేవించి మితిమిరిన వేగంతో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు ఒంటరిగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లి వారిపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నూతన సంవత్సరం సందర్భంగా ఎవరైనా మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేసి జైలుకు పంపిస్తామన్నారు. గూడూరు వన్ టౌన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తామని తెలిపారు. రాత్రి 12 తర్వాత ఎవరూ రోడ్లపై కనిపించ కూడదని పేర్కొన్నారు.

నారాయణ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన బి మాలకొండారెడ్డి శుక్రవారం కె.ఎల్ యూని వర్సిటీ, విజయవాడలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) పట్టా పొందారని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి రవిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి మాలకొండారెడ్డి మాట్లాడుతూ తన థీసిస్ శీర్షిక 'బహుళస్థాయి థ్రెషోల్డ్ ఆప్టిమైజేషన్ అల్గారిథమ్లను ఉప యోగించి సింథటిక్ ఏర్పరిచే రాడార్ ఇమేజ్‌లలో ఆటోమేటిక్ ట్రాజెట్ డిటెక్షన్ అని తెలిపారు. తాను పరిశోధన చేసిన థీసిస్ సమర్పిం చినందుకు పిహెచ్‌డి ని ప్రదానం చేశారని తెలిపారు. ఈ పరిశోధనలో వ్యక్తులు, వ్యాపారాలు , ప్రభుత్వ ఏజెన్సీలకు , పంట పండించడం, లాజిస్టిక్స్, రవాణా, మంచు, మంచు డైనమిక్స్, నేలలో తేమ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, భూకంపాలు, అగ్నిపర్వతాలు) మొదలైన ప్రపంచ వ్యాప్త ప్రక్రియల గురించి వివరణాత్మక అవగాహ నను అందిస్తుంద న్నారు. తనకుఅన్ని విధా లుగా సహాయ సహకారాలు అందించిన కళాశాల యాజ మా న్యానికి, అధ్యాపకులకు, కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా గైడ్ అయిన డాక్టర్ మహ్మద్ జియా ఉర్ రెహమాన్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ వి రవి ప్రసాద్ మాట్లాడుతూ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, గూడూరు అధ్యాప కులకు పరిశోధన చేయటంలో అన్నీ విధాల సహాయ సహకారాలు అందించటమే కాకుండా అన్ని వనరులు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బి.మాల కొండారెడ్డి కి అభినందనలు తెలిపారు.

బిసిలకు టిడిపి అండ: బుజ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : అనాదిగా అణచివేతకు గురవుతున్న వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించి, వారి పురోభివృద్ధికి బాటలు వేసి గడిచిన నలభై సంవత్సరాలుగా బిసి లకు అండగా నిలబడింది టిడిపియే నని ఆ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి కొనియాడారు. 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 52 వ బూత్ పరిధిలోని ఇందిరా నగర్, పూసల వీధి తదితర ప్రాంతాల్లో నాయకులు పాల్గొన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగించే కొన్ని లక్షల మంది వెనుకబడిన వర్గాలకు గత నాలుగున్నర సంవత్సరాలుగా ఉపాధి అవకాశాలు లేకుండా చేసి, రాజకీయ వేధింపులకు గురిచేస్తూ వారి జీవితాలను నరక ప్రాయం చేసిన జగన్ రెడ్డి ప్రజా కంటక పాలనకు ఘోరీ కట్టడానికి రాష్ట్రంలోని బిసి వర్గాలు కంకణబద్ధులై ఉన్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, గోపీ, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పాల్గొన్నారు.

'రెడ్ బకెట్ బిర్యానీ' ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిర్యానీ బ్రాంచ్ ని నగర మేయర్ డాక్టర్ శిరీష శుక్రవారం ప్రారంభించారు. స్థానిక లీలామహల్ సర్కిల్ సమీపంలోని ఎస్‌బిఐ బ్రాంచ్ పక్కన ఏర్పాటు చేసిన రెడ్ బగ్ బిర్యానీ బ్రాంచ్ వద్ద జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ బ్రాంచ్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రముఖ రెడ్ బకెట్ బిర్యానీ సంస్థ దక్షిణ భారతదేశంలో సుమారు 180 బ్రాంచ్ లు కలిగి ఉందన్నారు. రుచికరమైన బిర్యాని అందించడంలో ఈ సంస్థ ప్రసిద్ధి చెందిందన్నారు. తిరుపతిలో మొట్టమొదటిసారిగా ఈ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం సంతోష్కరమన్నారు. కేవలం 129 రూపాయలు నుంచే చికెన్ బిర్యానీ అందుబాటులో ఉంటుందన్నారు. సింగల్, ఇద్దరికీ, ముగ్గరికి, నలుగురుకి, ఐదుగురికి, 10 పదిమంది చొప్పున ఫ్యామిలీ ప్యాక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. రుచి, శుచి విషయంలో రాజీ లేకుండా, అన్ని రంగాల ప్రజలు మెచ్చే విధంగా బిరియాని అందుబాటులో ఉంచా మన్నారు. అనుభవజ్ఞులైన పాకశాస్త్ర ప్రవీనులచే ఆహార పదార్థాలు తయారు చేస్తున్నామన్నారు. తమ వద్ద చికెను, మటన్, ఫిష్, రొయ్యలు, వెజ్ బిర్యానీ, చికెన్, మటన్ పకోడీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, ఆర్ బి బి నిర్వాహకులు రవీంద్రారెడ్డి, సురేష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక ఎగవూరు పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన 'గడపగడపకు మీ పులివర్తి నాని' సందర్భం గా పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ సమక్షంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మెంద్రి సాంబయ్య, బి ముని రాజ, బి సుబ్రమణ్యం, రిటైర్ టీచర్ మునిరాజ, సోమసుందరం, పోకల చంద్రశేఖర్, బి చలపతి, సలివెందుల పురుషోత్తం, జి సరోజమ్మ, జి రెడ్డెప్పకు వినీల్ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు, నియోజకవర్గ అభివృద్ధికి పులివర్తి నానితోనే సాధ్యమన్న వైసీపీ సానుభూతి పరులన్నారు. 2024లో పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

ఎస్వీయూ విసికి అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మనోవిజ్ఞాన శాస్త్ర ఆచార్యులు ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి కి శుక్రవారం పలువురు విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాలు ఉద్యోగ సంఘాల నేతలు, విద్యార్థులు, పరిశోధకులు, రాష్ట్రస్థాయి అధికారులు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసి ఆచార్య డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, శ్రీ పద్మావతి మహి ళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్ పర్సన్ ఆచార్య శెట్టిపల్లి రత్నకుమారి, ఆచార్య నాగిరెడ్డి, పలు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు పుష్పగుచ్చాలు, దుశ్శాలువలతో విసిని ఘనంగా సత్కరించారు.